


# వెన్నెల రాత్రులు కావాలి!

-శ్రీలత

ఒక్కతే కూతురు. గారాబంగా పెంచారు! అందమైందీ...ఇంజనీరింగ్ చదువుకుంది. తెలివైందీ! అందుకు తగ్గట్టుగానే ఇంజనీర్నీ, అందమైనవాడ్ని అల్లుడిగా తెచ్చుకున్నారు పరంధామయ్యగారు! ఊర్లోవాళ్లు పదేళ్ళు చెప్పుకునేంత ఘనంగా చేశారు పెళ్ళి! 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' లా వున్న జంటను చూడటానికి పెళ్ళికొచ్చినవాళ్ళకు రెండు కళ్ళు సరిపోలేదు. ఒకరి వంక ఒకరు ఓర చూపులు చూసుకుంటుంటే మురిసిపోయారు తెమ్మెర తల్లిదండ్రులు. కూతురెంత అదృష్టవంతురాలో అనుకున్నారు. ఇక ఈ ఒక్కటీ జరిగిపోతే బాధ్యత తీరుతుందనుకున్నారు.

శోభనం రోజు అల్లుడికి డైమండ్ రింగ్, పట్టుబట్టలు తెచ్చారు మామగారు. డాబా మీది గదిని ప్రొఫెషనల్ డెకరేటర్స్‌ను పిలిపించి మరీ అలంకరించారు.

ఎంతో ఉషారుగా వుందా ఇంట్లోవాళ్ళకు ఆ జంటను కలపాలని. పెళ్ళికొడుకు ఫ్రెండ్స్ టి.వి, వి.సి.ఆర్ తెచ్చి గదిలో పెడితే 'ఆహా..ఎంత మంచి స్నేహితులో' అని అనుకున్నారు. పెళ్ళికూతుర్ని 'నిద్రపోవే ముఖం ముడుచుకుపోతూంది' అని పగలంతా పడుకోబెట్టారు. మధ్య మధ్యలో లేపి జ్యూస్, పాలు ఇస్తూనే వున్నారు. రాత్రి ముహూర్తం టైమ్‌కు పన్నీటి స్నానం, తెల్లచీర, పూలజడతో అలంకరించిన తెమ్మెరను లోపలకు పంపి తలుపేసేంతవరకు ముత్తయిదువుల ఆరాటం తగ్గలేదు. వాళ్ళనలా లోపలికి పంపించి తమ తమ మొదటి రాత్రులెలా అయ్యాయి! అమ్మమ్మలూ నానమ్మలు ఎలా మసలుకోవాలో చెప్పిందీ, చిన్నతనం కావడాన ఏమీ తెలియక ఎంత గొడవ చేసిందీ చెప్పుకుని..ఈ కాలం పిల్లలకు చెప్పక్కర్లేదు సుమా! అన్నీ ముందుగానే తెలిసిపోతున్నాయి అనుకుంటూ పడుకున్నారు.

తెల్లారగట్లే డాబామీంచి దిగివచ్చి వెనకాలనుంచి తనను వాటేసుకుని పడుకున్న మనవరాల్ని తల నిమిరి ముద్దుపెట్టుకుని 'పిచ్చితల్లీ' అనుకుంది తెమ్మెర బామ్మ! బామ్మ స్పర్శకు వెక్కి వెక్కి ఏడ్చింది తెమ్మెర. 'కొత్తకదూ పిచ్చితల్లి' అనుకుని మళ్ళీ ముద్దెట్టుకుంది.

నిద్ర లేచాక ఎర్రబడ్డ తెమ్మెర కళ్ళుచూసి వరసకు వదినలు ఆట పట్టించారు. స్నానం చేస్తుంటే పంటిగాట్లు చూస్తామంటూ వేళాకోళమాడారు. పెళ్ళికొడుకు ఈశ్వర్ మాత్రం గదిలోంచి బయటకు రాలేదు. 'ఎంతయినా కొంచెం బెరుగ్గానే వుంటుంది' అనుకున్నారు మావగారు!

అలా మూడు రాత్రులూ మూడు రకాలుగా గదిని అలంకరించి తమ సరదా తీర్చుకున్నారు పెద్దలు. వాడిపోయిన తెమ్మెర మొహం చూసి మురిసిపోయారు కూడా! కానీ, ఆ మూడు రోజులూ తెమ్మెర తెల్లారుఝామునే లేచొచ్చి బామ్మను వాటేసుకుని పడుకునేది. ఇంజనీరింగ్ చదివినా ఆడపిల్ల ఆడపిల్లే అని మురిసిపోయి మెటికలు విరుచుకుంది బామ్మ.

మూడోరోజు ఉదయాన్నే బట్టలు సర్దుకుని ముభావంగా వెళ్ళిపోతున్న అల్లుడిని, కన్నీళ్ళు పెట్టుకుంటున్న అమ్మాయిని చూసి 'కొత్తజంట కదా! ఎడబాటుకు బాధపడుతున్నారు' అనుకున్నారు.

''మళ్ళీ ఎప్పుడు కబురు పంపించను బాబూ'' అడిగారు మామగారు!

''మీ అమ్మాయికి ఎప్పుడు ఇష్టమైతే అప్పుడు కబురు పంపించండి. బహుశా తనకు ఇప్పట్లో ఇష్టం కాకపోవచ్చు. చదుకోగానే సరిపోదు. మోడరన్ భావాలు కూడా వుండాలి'' అని విసుగునీ ముభావాన్నీ ప్రదర్శించిన అల్లుడ్ని చూసి బిత్తరపోయారు తెమ్మెర తల్లిదండ్రులు. వాళ్ళ దృష్టిలో తెమ్మెర చాలా తెలివైందీ, చాకచక్యం కలది కూడాను! మరి ఈశ్వర్ ఎందుకిలా మాట్లాడాడో అర్థం కాలేదు.

తెమ్మెరలో లోపం ఏవిటో ఎవరికీ అర్థం కాలేదు. ఏమడిగినా తెమ్మెర నోరు విప్పలేదు. అదేమంటే ''మీకర్థం కాదులే చెప్పినా'' అంటుంది. పోనీ, అబ్బాయంటే ఇష్టంలేదా అంటే తెమ్మెర పూర్తిగా అన్నివిధాలా ఇష్టపడ్డాకే ముహూర్తం పెట్టారు.

ఇక వాళ్ళకేమీ తోచక తెమ్మెర పెద్దమ్మ కూతురూ, డాక్టరైన స్రవంతిని పిలిపించారు. ఎంత తల్లిదండ్రులయినా, ఎంత చనువున్నా కొన్ని విషయాలు పిల్లలతో చర్చించేందుకు ఇష్టపడని సాంఘిక వ్యవస్థ కదా మనది! ఎప్పుడైతే తల్లిదండ్రులు పిల్లలకు స్నేహితులుగా మెలగుతారో అప్పుడే పిల్లలు వాళ్ళ మనసులు విప్పి చెప్పగలుగుతారు. కానీ, భారతీయ సంస్కృతిలో ఎంత చనువున్నా, ఎంత గారాబమైనా 'సెక్సువల్ మ్యాటర్స్' చర్చించుకునే స్థాయికి మన సంస్కృతి ఎదగలేదనేది వాస్తవం. ఇది ఒంటరి పిల్లల మనస్తత్వాన్ని బాగా దెబ్బతీస్తుంది. అర్థం చేసుకునేవాళ్ళు ఎవరో ఒకరుంటే పరవాలేదు. అలాంటివాళ్ళు లేనప్పుడు ఆ విషయాలను బయటకు చెప్పుకోలేక, తామంటూ ఒక నిర్ణయానికి రాలేక పిల్లలు ఒంటరితనానికి బలయిపోతారు.

రాగానే అడిగింది స్రవంతి. ''ఏమిటీ సంగతి తెమ్మెరా? పిన్నీ బాబాయ్ బామ్మ అందరూ కంగారు పడుతున్నారు. నువ్వేమీ చిన్నపిల్లవు కావు! దాంపత్యం గురించి తెలియని వయసులోనూ లేవు. నీనుంచి పొరపాటు వుండటానికి ఆస్కారం లేదే! ఏం జరిగింది?'' అడిగింది. విషయం చెప్పింది తెమ్మెర.

స్రవంతి గట్టిగా నవ్వి '' ఈమాత్రానికే నీ జీవితంలో అపురూపంగా గుర్తుంచుకోవాల్సిన మూడు రాత్రులనూ నిరాశగా సాగనంపావా?'' అంది.

''నీకిది చిన్న విషయంలా అనిపిస్తుందా? నాకు మాత్రం చాలా జుగుప్సగా భరించలేనట్టుగా అనిపించింది. దాంపత్య జీవితం అంటే అదీ అని తెలిస్తే నేనసలు పెళ్ళి చేసుకునేదాన్నే కాదు. అతనలా చేయడం నాకు నచ్చలేదు'' అక్క భుజంమ్మీద తలవాల్చి అమా

## A జోక్స్

**తప్పు**

''ఆ వర్షం కురిసిన రాత్రి మనం చేసిన పొరపాటు...నా కొంప ముంచింది రాజూ! నాకిపుడు మూడో నెల. నువ్వు నన్ను అర్జంటుగా పెళ్లి చేస్కోవాలి'' ఏడుస్తూ చెప్పింది ప్రియురాలు.

''బాగుంది, 'వరుణుడి' తప్పుకి నాకా శిక్ష? వెళ్లి అతన్నే అడుగు'' చిరాకు పడ్డాడు ప్రియుడు.

**ఆశ**

''మీ వారు శృంగారంలో మొనగాడటగా?''

''అవును. నీకెవరు చెప్పారు?''

''మీ పనిమనిషి''

''అలాగా! అయితే దాన్ని వెంటనే పన్లోంచి తీసేస్తాను''

''ప్లీజ్...ఆ తర్వాత నన్ను పనిమనిషిగా పెట్టుకోవే''

**రాత్రంతా...**


శకుంతల శోభనం జరిగిన మర్నాడు ఉదయం-''కళ్లంతా ఎర్రగా ఉన్నాయేంటి? రాత్రంతా నిద్రలేనట్టుందే'' చిలిపిగా అడిగింది స్నేహితురాలు.

''అవును. నేనూ ఆయనా కలిసి ఎంతో ఉత్సాహంగా...''

''ఊ...చెప్పు చెప్పు''

''దోమల్ని చంపుతూ కూర్చున్నాం''

**-మైక్** (సికింద్రాబాద్)



# బాక్సింగ్ ఎప్పుడు ఆరంభమైంది?

బాక్సింగ్ క్రీడగాకన్నా ఇతరులపై పగ, ప్రతీకారం తీర్చుకునేందుకు మార్గంగా మారుతోందని, ఇది అత్యంత హేయము, అనాగరికమన్న భావనతో ఈ క్రీడను అనేకసార్లు నిషేధించారు.

పూర్వం గ్రీస్‌లోని బాక్సర్స్ ఒలింపిక్ గేమ్స్ మరియు ఇతర గేమ్స్‌లో పాల్గొన్నట్టు తెలుస్తోంది. నియమ, నిబంధనల విషయంలో నాటికీ, నేటికి కొంత వరకు పోలికలు వున్నాయని చెప్పచ్చు. కాని వారు గ్లవుజులు బదులుగా సెస్టస్‌ను ధరించేవారు. లెడ్ లేదా బ్రాంజ్‌తో తయారుచేసిన ప్లేట్స్‌ను లెదర్ బెల్ట్ మీద తాపడం చేసి సెస్టెస్ తయారు చేసేవారు. దీనితో బాక్సర్ ఒక్కసారి పిడికిలి విసిరితే ఇక ఆ దెబ్బ నుంచి కోలుకోవడం అసాధ్యం అని చెప్పాలి.

బాక్సింగ్ క్రీడ రోమన్ సామ్రాజ్య పతనానంతరం అంతరించింది. 18వ శతాబ్ద ఆరంభంలో తిరిగి ఈ క్రీడ ఇంగ్లాండ్‌లో ఆరంభమైంది. ఆ తరువాత దాదాపు నూరు సంవత్సరాలపైబడి ఈ క్రీడ అత్యంత నాగరికమైన క్రీడగా కొనసాగింది. కాని సెస్టస్ ఉపయోగం నిలిపివేసి ముష్టి ఘాతాలకు మాత్రమే పరిమితం చేసారు. బాక్సర్స్ ఇద్దరిలో ఒకరు పడిపోయి లేవలేకపోతే ఒక రౌండ్ ముగిసినట్టే. ఇందుకు కొంచం సమయం ఇస్తారు. ఇద్దరిలో ఎవరు పూర్తిగా లేవలేని స్థితికి వచ్చి సెంటర్‌లో ఉన్న మార్క్ దాకా కూడా రాలేకపోతే ఆట ముగిసినట్టే.

ఈ ఆటను పరిరక్షించాలన్న ఉద్దేశ్యంతో పాత నియమాలను కొద్దిగా సడలించి గ్లవుజులను ఉపయోగించాలని నిర్ణయించుకున్నారు. క్వీన్స్‌బెర్రీకు చెందిన మార్క్వెస్ 1867లో ఈ రూల్స్‌ను మార్చి ప్రతి రౌండ్‌కు మూడు నిముషాలను రౌండుకు రౌండ్‌కు మధ్య ఒక నిముషం వ్యవధిగా నిర్దేశించడంతో ఈ క్రీడ చూపరుల మనసు దోచుకుంది. ఈ నియమాలను ఆధారంగా చేసుకునే నేటి నిబంధనలు రూపొందించబడ్డాయి.

ఈ బాక్సింగ్ క్రీడ ఇంగ్లాండ్ నుంచి యునైటెడ్ స్టేట్స్‌కు వ్యాపించి, అక్కడి నుంచి ప్రపంచమంతా విస్తరించింది.

**-కె.బాలు**

యకంగా చెప్పింది.

''ఇందులో నువ్వనుకున్నట్టుగా అతని తప్పు లేదు. అతనికీ కొత్త. నీకూ కొత్త. విషయమేంటో తెలిస్తే కోఆపరేషన్ వుంటుందని అలా చేసుండొచ్చు. కానీ నిన్ను ఇబ్బంది పెట్టేందుకు మాత్రం అయ్యుండదు'' స్థిరంగా చెప్పింది స్రవంతి.

''నిజంగానా!'' తేటపడిన మొహంతో అడిగింది. ''ముమ్మాటికీ నిజం'' స్రవంతి నొక్కి పలికింది.

''ఒకప్పుడు మనస్ఫూర్తిగా ఇష్టపడి, ఆ ఇష్టంలోంచి, మమకారంలోంచి మమత్వం పుట్టి ఇక విడిగా వుండలేక ఏకమయ్యే మనసూ తనువుల కలయిక శృంగారం అనిపించుకునేది. నేటి శృంగారం మనసుది కాదు. కేవలం శరీరాలది మాత్రమే. ఇందుకు ముఖ్య కారణం వెస్టర్న్ కల్చరల్ వున్న సెక్సువల్ లైఫ్‌ను బ్లూ ఫిలిమ్స్ ద్వారా ఇండియాకు దిగుమతి చేసుకోవడం..

పూర్వం కామశాస్త్రం అని లైంగిక జీవనాన్ని శాస్త్రంగా బోధించబడేది. గుడిలో శిల్పాల ద్వారా నేర్పించబడేది. అది అత్యంత ఆరోగ్యకరమైన శాస్త్రీయ విధానం. ఇప్పుడు ఇంటర్మీడియేట్ పిల్లలు కూడా బ్లూ ఫిలిమ్స్ చూసి వెస్టర్న్ కల్చర్‌లోని అతి జుగుప్సాకరమైన భంగిమలనే సెక్స్‌గా భావించడం జరుగుతోంది. ఇది రాబోయే తరానికి విషం లాంటిది'' అని వివరించింది ఓపిగ్గా.

''మరి అలాంటప్పుడు వాటిని మనవాళ్ళు చూడటమెందుకు?''

''సంస్కృతీకరణ అనేది ఫ్యాషనయిపోయింది. వేషభాషల్లో సైతం యూరోపియన్లను అనుసరించడం జరుగుతోంది. అందువల్ల ఈ విషయంలో కూడా అనుకరణ అనేది ఫ్యాషన్ అనిపించుకుంటుంది. కాబట్టి హైసొసైటీ అంటే వెస్టర్న్ జీవన విధానం కలిగి వుండటం అని భావించేవారిలో ఇది ఎక్కువగా వుంది. భార్యలు అలాంటి లైంగిక చర్యలకు అనుమతించనప్పుడు వేశ్యల దగ్గరకు వెళ్ళి వాళ్ళను కొనుక్కోవడం వల్ల వచ్చిన అధికారంతో వారిపై అజమాయిషీ చెలాయిస్తారు'' వివరించింది.

''అందరూ అలా వుంటారని నేననుకోవడం లేదక్కా!''

''అందరూ వుండకపోవచ్చు. వి.సి.ఆర్ వున్న ప్రతి ఇంట్లోనూ బ్లూ ఫిలిమ్ ఒక్కటయినా వుంటుందనేది వాస్తవం. ఇది నేటి ఫ్యాషన్. ఈ ఫ్యాషన్ ఎంతగా ముదిరిందంటే బ్లూ ఫిలిమ్ చూడనిదే సెక్స్‌లో పాల్గొనలేని అశక్తత కొందరు మగవాళ్ళలో నెలకొనేంతగా పెరిగిపోయింది'' అని తెమ్మెర వైపు చూసింది.

''అయితే ఈ అలవాటును స్త్రీలందరూ ఖండించాలి కదా అక్కా! నేను ఒప్పుకుంటే అదే అలవాటయి వుండేది కదా!''

''అలవాటు మారవచ్చు. అతను దారి మార్చుకోవచ్చు. నీకు ఇష్టం లేకపోతే సున్నితంగా చెప్పాలిగానీ, మొండిగా కాదు. అయినా ఆ అబ్బాయి చూడమన్నాడే కానీ, ఏమీ చెయ్యమనలేదుగా!''

''ఛ! అసహ్యంగా'' తెమ్మెర మొహం వాంతయ్యేలా పెట్టింది.

''ప్లీజ్ చెప్పొద్దు! అయినా అందులో నటించేవాళ్ళకు బుద్ధుండక్కర్లా!'' కోపం వచ్చింది తెమ్మెరకు.

''డబ్బు కోసం తొక్కే పక్కదారుల్లో ఇదొకటి. ప్రపంచంలో అతి ఖరీదైన బ్లూ ఫిలిమ్స్ ఇండియన్‌వేనట.''

''భారతీయ స్త్రీ మానం చీకటికూడా ఎరగదంటారు కదక్కా!'' అమాయకంగా అడిగింది.

''అవును. స్త్రీలోని ఆ దాపరికమే పురుషునిలో ఉత్సుకత రేపుతుంది. ఇక్కడ భార్య దాచుకున్నా బ్లూ ఫిలిమ్స్‌లో చూస్తాడు కదా!''

''వాళ్ళు చూడటం సరే, మనని చూడమనడం తప్పు కాదూ?'' తెమ్మెర ఆరోపణ.

''ముమ్మాటికీ తప్పే! అసలు స్త్రీ పురుషునితో ఏకం కాదు. మనసుతో ఏకం అవుతుంది. అతని మనసే ఆమె స్పందన. ఎంత అందమైన మగాడైనా అందమైన వ్యక్తిత్వం, మంచి మనసూ లేనివాడయితే స్త్రీ మనస్ఫూర్తిగా తనని అర్పించుకోదు. ఒకవేళ ఒప్పుకుందంటే డబ్బో, పేదరికమో, వ్యామోహం తీర్చుకోడానికో అయి వుంటుంది తప్ప ప్రేమ మాత్రం కాదు''

''మగాళ్ళు బ్లూ ఫిలిం చూసి భార్యలతో వున్నారంటే.. భార్యకంటే ఆ ఫిల్మ్‌లో నటించిన అమ్మాయి ఆకర్షణ అతన్ని ప్రేరేపించడం కాదా! అంటే భార్య అతన్ని ఆకర్షించలేకపోయిందనేగా! భార్యను ప్రేమతోనో, మమకారంతోనో లీనం చేసుకోవాల్సింది పోయి ఆ బ్లూ ఫిలిం టెంప్టేషన్‌తో ఏదో ఒక శరీరంతో కోరిక తీర్చుకోవడమేగా!''

''అవును నిజం! నీలానే ప్రతి స్త్రీ ఆలోచించాలి! బ్లూ ఫిల్మ్ చూసిన టెంప్టేషన్‌లో నాదగ్గరికి రావద్దు. నన్ను ప్రేమించే హృదయంతో రమ్మని చెప్పాలి. కానీ నీలా మొండిగా కాదు. దీనిలో అనునయం కావాలి''

''లేదక్కా! నేనీ విషయంలో మొండిగానే వుంటాను'' రాజీకి రాని తత్వం.

''నిన్ను నిజంగా మెచ్చుకోవాలే తెమ్మెరా! ఏది నమ్ముతావో అది చేసి తీరతావు''

''అక్కా! ఈ సంస్కృతి వల్ల స్త్రీ పురుషుల మధ్య వుండే సున్నితమైన ప్రేమా మమకారం లాంటి భావనలు అంతరించిపోవూ!'' సుమనస్కపు వ్యథ తెమ్మెరలో.

''ఎందుకు పోవూ! వైవాహిక జీవితం స్పందన కోల్పోతోంది. యాంత్రికంగా మారిపోతుంది. ప్రేమంటే మన సినిమాల్లో చూస్తుందేమిటి?''

''దీన్ని మార్చలేమా?'' ఏదో నిర్ణయాధికార శక్తి తెమ్మెర గొంతులో!

''ఏదయినా మార్పు రావాలంటే అది శిఖర స్థాయికి చేరుకుని భరించలేని స్థితికొచ్చినప్పుడు సమాజం ఎదురు తిరిగి దాన్ని కూలగొట్టి తీరుతుంది. అప్పుడు మార్పు సాధ్యమవుతుంది. ఇది ఇప్పుడు పీక్ స్టేజ్‌లో వుంది. అందుకే మన దేశానికి ఎయిడ్స్ పీడను తెచ్చిపెట్టింది. అసలీ అసభ్య లైంగిక విధానానికి భార్యగా అయినా, వేశ్యగా అయినా స్త్రీయే బలవుతోంది. కనుక మహిళలే ఉద్యమించాలి'' ఆవేశంగా చెప్పింది స్రవంతి.

''అందుకే ఇక నీలిరాత్రులు వద్దు..వెన్నెల రాత్రులు కావాలి కదక్కా!'' సంతోషంగా సంబరపడిపోయింది తెమ్మెర.


''పిచ్చీ! ఈశ్వర్‌కు ఈరోజే రమ్మని ఫోన్ చెయ్యి! అతనికీ అనునయంగా నచ్చచెప్పి అతన్ని సొంతం చేసుకో!''

''మా మంచి అక్కా! నువ్వు రాకపోతే ఈ ఘర్షణని నేను జీవితాంతం పడేదాన్ని!'' అంటూ స్రవంతి చేతిలో చేయి కలిపింది తృప్తిగా..

★

## వెన్న కథ

వెన్న అంటే తెలీని వారుండరు. మొదట పాలను కాచి, చల్లార్చి తోడుపెడతారు. తోడుకున్న పెరుగును చిలికితే వెన్న వస్తుంది. దీనిని కాచి నెయ్యి తయారు



చేస్తారు. ఇది ఇప్పటికీ కొన్ని ఇళ్ళల్లో తరచుగా జరిగే తతంగమే. కాని మన పూర్వం వారు వెన్నను ఆహార పదార్థంగా ఉపయోగించవచ్చునన్న విషయం తెలీకపోవడం వల్లనో లేక అంతటి ఉత్పత్తి లేకపోవడం వల్లనో 'వెన్న'ను కేవలం ఔషధంగా ఉపయోగించేవారు. ముఖ్యంగా గ్రీకులు, రోమన్స్ చర్మానికి గాయాలైనప్పుడు పైపూతగా వెన్నను వాడేవారు. రోమన్స్ దీనిని శిరోజాలకు రాయతగిన ఆయింట్‌మెంట్‌గా భావించేవారని కూడా చరిత్ర చెప్తోంది. వెన్నను కరిగించగా వచ్చిన మసి కళ్ళమంటలకు మంచి మందు. ఇక మూడు వందల సంవత్సరాల క్రితం అయితే స్పెయిన్‌లో వెన్న కేవలం మందుల షాపులలో మాత్రమే లభ్యం అయ్యేది. ఆ రోజుల్లో వంద సంవత్సరాలు పైబడి భద్రపరచిన వెన్నకు ఎక్కువ విలువ ఉండేది. వెన్నలో ప్రోటీన్స్, క్రొవ్వు ఎక్కువగా ఉండటమే కాదు తేలికగా జీర్ణం కూడా అవుతుంది. ఔషధంగా ఉపయోగిస్తున్న వెన్నను ఆహారంగా ఉపయోగించడమనేది బహుశ స్కాండినేవియన్స్‌తో ఆరంభమై ఉంటుంది.

-కె. బాలు